



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 289

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

గురువారం 28 మార్చి 2024










ఇడుపులపాయలోని వైయస్సార్ ఘాట్ వద్ద దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డికి నివాళులు అర్పించి, అనంతరం సర్వ మత ప్రార్ధనలు నిర్వహించిన సీఎం వైయస్ జగన్. వైయస్సార్ ఘాట్ వద్ద నివాళులు అర్పించిన వైయస్.విజయమ్మ. ఇడుపులపాయ వైయస్సార్ ఘాట్ నుంచి ప్రారంభమైన వైయస్.జగన్ రోడ్ షో.

–ఇడుపులపాయ,కలంకౌంటర్ :

## సాగునీటి రంగాన్ని నాశనం చేసిన సీమ ద్రోహి జగన్ రెడ్డి

● ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు





**పలమనేరు (చిత్తూరు జిల్లా),కలంకౌంటర్ :** వైసీపీని చిత్తుగా ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. రైతులకు సబ్సీడీలు, గిట్టుబాటు ధరలు రావడం లేదు. డ్రిప్ ఇరిగేషన్ వచ్చిందా...ప్రాజెక్టులు పూర్తయ్యాయా...మీ పొలాలకు నీళ్లు వస్తున్నాయా.? నేను హంద్రీనీవా నీళ్లు తెచ్చి వి.కోటలో నిలబెట్టా. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక ఒక్క ఎకరాకైనా నీళ్లు ఇచ్చిందా.? అధికారంలోకి వచ్చాక మెగా డీఎస్సీ పెట్టి ఉద్యోగాలు ఇప్పిస్తాం. కార్మికులను, కూలీలను అడుగుతున్నా. ..మీకు ఈ ప్రభుత్వంలో ఉపాధి దొరుకుతుందా.? కనీసం ఉద్యోగులకు నెలజీతం సరిగా వస్తుందా.? రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ వస్తుందా.? బీసీ, ఎస్సీ, ఎస్టీలకు కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చారా.? టీడీపీ తెచ్చిన పథకాలన్నీ రద్దు చేశారు. మీరు ఏం నష్టపోయారో ఆలోచించండి. మీ జీవితాల్ని చీకటి మయం చేసిన వారిని గుర్తించి ఓడించండి. అన్ని రంగాలను సైకో జగన్ నాశనం చేశాడు. సీమలో సాగునీటి ప్రాజెక్టులు అన్నీ భ్రష్టు పట్టాయి. రాజులు ఏలిన రతనాలసీమ రాళ్ల సీమగా మారింది. సాగునీటి రంగానికి ఊతం ఇచ్చింది ఎన్టీఆర్. కృష్ణా జలాలను సీమకు తెచ్చి సస్యశ్యామలం చేయాలనుకున్నది ఎన్టీఆర్. తెలుగుగంగ, హంద్రీనీవా, గాలేరు-నగరిని ఎన్టీఆర్ ప్రారంభించారు. ఎన్టీఆర్ ప్రారంభించిన ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇచ్చాం. విభజన వల్ల నష్టం ఉన్నా ప్రాజెక్టులపై డబ్బులు ఖర్చు పెట్టాం. ఐదేళ్లలో రూ.68 వేల కోట్లు ఖర్చు చేసి ఇరిగేషన్ ప్రాజెక్టులను పరిగెత్తించాం. నీళ్లు వస్తే అభివృద్ధి జరుగుతుంది. ఐదేళ్లలో 62 ప్రాజెక్టులు చేపట్టి 24 ప్రాజెక్టులు పూర్తి చేశాం. 32 లక్షల ఎకరాలకు ఆయకట్టు స్థిరీకరించి 7 లక్షల ఎకరాలకు అదనంగా నీళ్లు ఇచ్చాం. సీమలోని సాగునీటి ప్రాజెక్టులకు రూ.12 వేల కోట్లు ఖర్చు చేశాం. ఒక్క హంద్రీనీవాపై రూ.4,200 కోట్లు ఖర్చు చేశాం. 90 శాతం పూర్తి చేస్తే ఈ దుర్మార్గులు 10 శాతం పూర్తి చేయలేక కరువును తీసుకొచ్చారు. ఈ రోజు నుండి ముసుగు వీరుడు వస్తున్నాడు...నిన్నటి దాకా పరదాలతో వచ్చాడు. జగన్ కు ఖాళీ రోడ్లతో జగన్ స్వాగతం పలకాలి. జగన్ కు స్వాగతం పలికినా... మద్దతు తెలిపినా మీకు మీరు అన్యాయం చేసుకున్నట్లే. రాయలసీమ ద్రోహికి తిరిగే అర్హత లేదు. జగన్ ఐదేళ్లలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు. రాష్ట్ర వ్యాప్తంగా 102 మినీ ప్రాజెక్టులు రద్దు చేశాడు. ఉమ్మడి చిత్తూరులో 25 ప్రాజెక్టులను రద్దు చేసిన నీచ చరిత్ర వైసీపీది. టీడీపీ వచ్చాక ప్రతి ఎకరాకు నీళ్లిచ్చి రతనాల సీమగా మార్చుతాం. గోదావరి జలాలు కూడా సీమకు తెచ్చి వెలుగులు ఇస్తాం. ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులపై సీమలో రూ.2,125 కోట్లు మాత్రమే జగన్ ఖర్చు చేశాడు. సీమ ప్రజలు జగన్ ను నిలదీయాలి. సిద్ధం సభలకు బలవంతంగా జనాన్ని తరలించాడు...జగన్ ను ఇంటికి పంపడానికి జగన్ సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రంలో పేదలున్నారు..సీమలో కరువు ఉంది. సీమను రతనాల సీమగా మార్చాలని లక్ష్యం పెట్టుకున్నా. హంద్రీనీవా పూర్తి చేసి వి.కోటకు నీళ్లు ఇచ్చాను. గాలేరు నగరి పూర్తికి ప్రయత్నించా. గండికోటను పూర్తి చేసి పులివెందులకు నేను నీళ్లు ఇచ్చాను. సీమలో మంచి పంటలు పండుతాయి...సెరీ కల్చర్, కూరగాయలు, పూల సాగు లాభసాటిగా ఉంటాయి. ఈ ప్రాంతంలోని వాతావరణంతో రైతులు బంగారం పండిస్తారు. సీమను జగన్ పూర్తిగా నాశనం చేశాడు. నీటి లభ్యత తక్కువగా ఉందని 90 శాతం సబ్సీడీతో డ్రిప్ ఇచ్చాం. హార్టికల్చర్ హబ్ గా సీమను తయారు చేయాలన్నది నా కల. త్వరలో జరిగే ఎన్నికలకు ప్రజాగళంను పలమనేరులోనే శ్రీకారం చుట్టాను. పలమనేరు ప్రజాగళం సూపర్ హిట్. భగభగమంటే ఎండలో సైతం ఇంతమంది వచ్చారంటే మీ మనసంతా టీడీపీవైపే ఉంది. వైసీపీని చిత్తుగా ఓడించి బంగాళాఖాతంలో పడేయాలి. టీడీపీకి సంపద సృష్టించడమే తెలుసు. పరిశ్రమలు వస్తే ఉద్యోగాలు వస్తాయి...ఉద్యోగాలు వస్తే కొనుగోలు శక్తి పెరుగుతుంది. సాగునీరు వస్తే పంటలు వేస్తారు..పంటలు అమ్ముకుంటే లాభాలు వస్తాయి. దీంతో మీ భూముల విలువ, కొనుగోలు శక్తి పెరుగుతుంది. సంపద సృష్టించి వచ్చిన ఆదాయాన్ని ప్రజలకు పంచుతాం. జగన్ రూ.10 ఇచ్చి రూ.100 దోచే జలగ. మేము రూ.15 ఇచ్చి రూ.10 వేలు చేసేది టీడీపీ. పేదరిక నిర్మూళనకు నా శక్తి నంతా ఉపయోగిస్తా. 18 ఏళ్లు నుండి 59 ఏళ్లలోపు ఉన్న ప్రతి మహిళకు రూ.15 వందలు ప్రతినెలా అందిస్తాం. తల్లికి వందనం ద్వారా ప్రతి బిడ్డకు యేడాదికి రూ.15 వేలు అందిస్తాం. ఇద్దరుంటే రూ.30 వేలు...నలుగురు ఉంటే రూ.60 వేలు ఇస్తాం. పిల్లలకు చదువు అందిస్తే ప్రపంచాన్ని జయిస్తారు. దీపం పథకం ద్వారా యేడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తాం. ఆడబిడ్డలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. అన్నదాత కింద ప్రతి రైతుకు యేటా రూ.20 వేలు అందిస్తాం. సబ్సీడీలు కూడా రైతులకు అందిస్తాం. రాబోయే ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత మాది. ఉద్యోగం వచ్చే దాకా నిరుద్యోగ భృతిగా రూ.3 వేలు అందిస్తాం. పరిశ్రమలు తెచ్చి సొంతూరిలోనే ఉద్యోగాలు చేసుకునే పరిస్థితిని తీసుకొస్తాం. ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు, బీసీలకు రక్షణ చట్టం తీసుకొస్తాం. 50 ఏళ్లు నిండిన బీసీలకు రూ.4 వేలు పెన్షన్లు ఇస్తాం. కలలకు రెక్కల పథకం ద్వారా ఆడపిల్లలకు స్కిల్స్ పెంచి వడ్డీలేని రుణాలు అందిస్తాం. కూటమి అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు నియంత్రిస్తాం. అన్నా క్యాంటీన్లు మళ్లీ తీసుకొస్తాం. జె.బ్రాండ్ ను నివారిస్తాం. గంజాయి, డ్రగ్స్, జె.బ్రాండ్స్ ను 100 రోజుల్లోనే రాష్ట్రంలో లేకుండా చేస్తాం. వైసీపీ నేతలు డబ్బులకు కక్కుర్తిపడి పిల్లల భవిష్యత్తు నాశనం చేశారు. చేనేతలకు ప్రత్యేక పాలసీ తీసుకొచ్చి పథకాలు అమలు చేస్తాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ కు నిధులు కేటాయిస్తాం. ఉద్యోగులు అండగా ఉంటాం..వేధింపులు లేకుండా చేస్తాం. మొదటి తారీకునే మీ ఇంటకి రూ.4 వేల పెన్షన్ ఇస్తాం. రిటైర్డ్ ఉద్యోగులకు కూడా మొదటి తేదీనే పెన్షన్ ఇస్తానని భరసా ఇస్తున్నా. టీడీపీ, జనసే, బీజేపీ కలిశాయి...ఇది మా స్వార్థం కోసం కాదు. దివాళా తీసిన రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి కలిశాం. ప్రజలు గెలవాలి...రాష్ట్రం నిలవాలంటే జగన్ దిగిపోవాలి. ఒక అవినీతి, సైకో పాలనతో ఎంత

- 4లో

## ఎన్నికల సమరానికి సిద్ధంగా ఉన్నాం

● దుష్టచతుష్టయాన్ని ఓడించేందుకు మీ అర్జునుడు సిద్ధం ● బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి





**వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు,కలంకౌంటర్ :** ప్రజల మద్దతు లేని చంద్రబాబు నీచ రాజకీయాలు చేస్తున్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మేమంతా సిద్ధం యాత్రలో భాగంగా ప్రొద్దుటూరు బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ తన వాళ్లనే చంద్రబాబు తన మీద ఉసిగొల్పుతున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. వివేకా చిన్నాన్నను అన్యాయంగా అతిదారుణంగా చంపారు. ఆ హంతకులెవరో ఆ దేవుడికి, ఈ జిల్లా ప్రజలకు తెలుసు. చంపిన హంతకుడు బహిరంగంగా తిరుగుతున్నాడు. ఆ హంతకుడికి మద్దతు ఎవరిస్తున్నారో అంతా చూస్తున్నారు. ఆ చంపినోడు ఉండాల్సింది జైల్లో. కానీ, నేరుగా నెత్తిన పెట్టుకుని మద్దతు ఇస్తోంది చంద్రబాబు, చంద్రబాబుకి సంబంధించిన యెల్లో మీడియా. ఈ వ్యవహారంలో రాజకీయ లబ్ధి కోసం తపించిపోతున్న ఒకరిద్దరు నావాళ్లు భాగం అయ్యారు. ఇంతటి దారుణం చేసి నన్ను దెబ్బ తీయాలనుకుంటున్నారు. ఇది కలియుగం కాకపోతే ఇంకేంటి?. ఇంత కన్నా అన్యాయం ఉంటుందా? అని మీ అందరి ప్రేమానురాగాల మధ్య నిల్చొని అడుగుతున్నా. ప్రజల మద్దతు లేని చంద్రబాబు చేస్తున్న నీచ రాజకీయం చేసినా నేను మాత్రం ప్రజల పక్షం ఉంటా అని గర్వంగా చెబుతున్నా. నాపై బురద జల్లుతూ రాజకీయం చేస్తున్నారు. అందరూ కలిసి జగన్‌పై యుద్ధానికి వస్తున్నారు. చంద్రబాబు, దత్తపుత్రుడు, బీజేపీ, కాంగ్రెస్ నా పై యుద్ధానికి కలిసి కట్టుగా వస్తున్నారు. ఇది చాలదన్నట్లు నా ఇద్దరు చెల్లెల్ని తీసుకొస్తున్నారు. కానీ, నేను ధర్మాన్ని, న్యాయాన్ని నమ్ముకున్నా. నాకు ప్రజల అండగా, దేవుడి దయ ఉన్నాయి. విలువలు లేని రాజకీయం ఎవరికి స్ఫూర్తి అన్నారు. నా విజయాలకు కారణమైన మీ అందరికీ కృతజ్ఞతలు. 58 నెలల పాలనలో ప్రతి రంగంలోనూ మార్పులు తీసుకొచ్చాం. రూ.2 లక్షల 70 వేల కోట్లు పేదల ఖాతాల్లో జమ చేశాం. వైఎస్సార్ జిల్లా నేలమీద..ఈ పొద్దుటూరు గడ్డమీద..నన్ను మీ బిడ్డగా భావించి నిరంతరం కాపాడుకుని ఎవరు ఎన్ని కష్టాలు పెట్టినా.. వ్యవస్థలను అడ్డం పెట్టుకుని ఎన్ని సమస్యలు సృష్టించినా నన్ను కాపాడుకున్న మీకు పేరు పేరునా కృతజ్ఞతలు. ఈ రోజు నా ముందు కనిపిస్తున్న స్థాయిలో ఈ జిల్లాలో ఎప్పుడూ సమావేశం జరిగి ఉండదు. ఓ మహా సముద్రం కనిపిస్తోంది. మంచికి మద్దతు పలికే ఇంతటి మహా ప్రజా సైన్యం మధ్య మన ప్రజా జైత్రయాత్రకు ముందు వరసలో మన వైఎస్సార్‌సీపీ పార్టీ జెండా తలెత్తుకుని ఎగురుతోంది ఇక్కడే. అధికారాన్ని పేదల భవిష్యత్తు కోసం రైతులు, అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు, భావితరాలు, మన గ్రామాలు, ఇంటింటి అభివృద్ధి, సంక్షేమం కోసం ఒక బాధ్యతగా ఈ 58 నెలల పాలనలో ప్రతి రంగంలోనూ విప్లవానికి మారుపేరుగా మార్పులు తీసుకొచ్చాం. ఎప్పుడూ జరగని విధంగా రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా రూ.2.70 లక్షల కోట్ల రూపాయలు లంచాలు, వివక్ష అనేవి లేకుండా నేరుగా ప్రజల చేతుల్లో ఉంచి ప్రజా ప్రభుత్వ అజెండా. ఇక్కడ కనిపిస్తున్న మన జెండా కాబట్టే చెబుతున్నా ఈ జెండా తలెత్తుకుని ఎగురుతోందని, రాష్ట్రంలో ఎ?క్కడికి వెళ్లినా, చూసినా కోట్ల గుండెలు, మన పార్టీకి, ప్రభుత్వానికి మద్దతు పలుకుతూ 2024 ఎన్నికల సమరానికి సిద్ధం అంటున్నాయన్నారు. కాబట్టే ఈ జెండా మరే ఇతర జెండాతోనూ జతకట్టడం లేదు. లక్షల సింహాల గర్జన చరిత్రలో చిరస్థాయిగా గుర్తుండి పోతుందన్నారు.

**గట్టిగా గర్జించండి.. మేమంతా సిద్ధమేనని :** పేదల ఇంటింటి అభివృద్ధికి అడ్డుపడుతున్నా ఈ దుష్ట చతుష్టయాన్ని చిత్తుగా ఓడించేందుకు పాంచజన్యం పూరించేందుకు శ్రీకృష్ణుడిలా మీరంతా సిద్ధమేనా?. మీ అర్జునుడు సిద్ధంగానే ఉన్నాడు. మే 13న ఫ్యాన్ మీద రెండు ఓట్లు వేసి మరో వంద మందికి చెప్పి ఓట్లు వేయించి మనందరి పార్టీని గెలిపించేందుకు, అభివృద్ధి నిరోధకులను పేదల వ్యతిరేకులను ఓడించేందుకు మీరంతా సిద్ధమేనా?. 2024 ఎన్నికల సమరానికి సిద్ధంగా ఉన్నాం. నమ్మించి మోసం చేయడంలో చంద్రబాబు 45 ఏళ్ల అనుభవం ఎన్నికలప్పుడు మాత్రమే చంద్రబాబుకు మేనిఫెస్టో గుర్తుకొస్తుంది. ఎన్నికలయ్యాక బాబు ఆ మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేస్తాడు. వైఎస్ వివేకాను ఎవరు చంపారో అందరికి తెలుసు. హంతకుడికి నా వాళ్లు మద్దతిస్తున్నారు. పేదల భవిష్యత్తుకు అడ్డుపడుతున్న దుష్ట చతుష్టయాన్ని ఓడించాలి. దుష్టచతుష్టయాన్ని ఓడించేందుకు మీ అర్జునుడు సిద్ధం. నేను దేవుడు, ప్రజలనే నమ్ముకున్నా. చంద్రబాబు మేనిఫెస్టోలోని 10 శాతం హామీలను కూడా నెరవేర్చలేదు. మన మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను నెరవేర్చిన ఘనత మనది. చంద్రబాబు వదిన చుట్టం కంపెనీకి బ్రెజిల్ నుంచి డ్రగ్ వచ్చాయి. తప్పు చేసేది వారు. నెపం నెట్టేది మనపై అని జగన్ అన్నారు.

**ఇడుపులపాయలో జగన్‌తో వైఎస్ విజయలక్ష్మి :** వైఎస్ విజయలక్ష్మి రాజకీయంగా తన కుమారుడి వైపే ఉన్నారని పరోక్షంగా సంకేతాలు ఇస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో షర్మిల చేరిన తర్వాత ఒక్క సారి కూడా షర్మిలతో కనిపించని విజయమ్మ సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారం ప్రారంభం సందర్భంగా ఇడుపుల పాయలో వైఎస్ సమాధికి నివాళి అర్పించేందుకు జగన్ కలిసి వచ్చారు. ప్రార్ధనలు చేశారు. ఈ పరిణామంతో విజయమ్మ కుమారుడు జగన్ వైపే ఉన్నట్లు రాజకీయంగా సంకేతాలు వెళ్లినట్లే అనుకోవచ్చు.

## ఏపీ బీజేపీ అభ్యర్థులు వీరే


**అమరావతి,కలంకౌంటర్ :** ఏపీలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను బీజేపీ విడుదల చేసింది. టీడీపీ , జనసేనతో పొత్తులో భాగంగా ఆ పార్టీకి 6 లోక్‌సభ, 10 అసెంబ్లీ స్థానాలు కేటాయించిన విషయం తెలిసిందే. ఇప్పటికే బీజేపీ ఐదో జాబితాలో ఆరుగురు ఎంపీ అభ్యర్థులను ప్రకటించారు. తాజాగా పది అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేశారు.


**అసెంబ్లీ అభ్యర్థులు :** అనపర్తి-శివరామకృష్ణరాజు, ఎచ్చర్ల – ఎన్. ఈశ్వరరావు, విశాఖ నార్త్ – పి. విష్ణు కుమార్ రాజు, ధర్మవరం – వై.సత్యకుమార్, విజయవాడ వెస్ట్ – సుజనా చౌదరి, కైకలూరు – కామినేని శ్రీనివాసరావు, ఆదోని – పీవీ పార్థసారథి, అరకు వ్యాలీ – పాంగి రాజారావు, జమ్మలమడుగు – ఆదినారాయణరెడ్డి, బద్వేలు – బొజ్జా రోషన్న

**లోక్‌సభ అభ్యర్థులు వీరే :** అరకు : కొత్తపల్లి గీత, అనకాపల్లి: సీఎం రమేష్, రాజమహేంద్రవరం : పురందేశ్వరి, నర్సాపురం : భూపతిరాజు శ్రీనివాస వర్మ, తిరుపతి (ఎస్సీ) : వరప్రసాదరావు, రాజంపేట : కిరణ్ కుమార్ రెడ్డి

## పొత్తు ధర్మాన్ని పాటిద్దాం...మిత్ర పక్ష కూటమిని గెలిపిద్దాం

● జన సేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్





**మంగళగిరి,కలంకౌంటర్ :** జనసేన నాయకులు, శ్రేణులు పొత్తు ధర్మాన్ని గౌరవిస్తున్నందుకు సంతోషంగా ఉందని జన సేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అన్నారు. ఎక్కడా పొరపాట్లకు, లోటుపాట్లకు తావివ్వకుండా మూడు పార్టీలూ క్షేత్ర స్థాయి నుంచి ముందుకు వెళ్ళాలన్నారు. ఈ కూటమి ఏర్పాటు అనేది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విశాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయించిందని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. పొత్తులో భాగంగా మన పార్టీ చేసిన త్యాగాలు రాష్ట్ర సౌభాగ్యం, అభివృద్ధి, ప్రజల సంరక్షణ, శాంతిభద్రతల పునరుద్ధరణ కోసం అని తొలి నుంచీ బలంగా చెబుతూనే ఉన్నామన్నారు. పొత్తు ధర్మాన్ని పాటిద్దాం....మిత్ర పక్ష కూటమిని గెలిపిద్దాం. ఎవరైనా పొత్తు ధర్మానికి భిన్నంగా వ్యక్తిగత ప్రయోజనాల కోసం, స్వార్థ బుద్ధితో వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకొనేందుకు వెనుకాడబోమన్నారు. ఈ విషయాన్ని ఎప్పటికప్పుడు సెంట్రల్ కమిటీ ఫర్ పార్టీ అఫైర్స్ పరిశీలిస్తూనే ఉంటుందని తెలిపారు.

**పవన్ కళ్యాణ్ తో : నేతల భేటీ :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తో ఒంగోలు ఎంపీ, టిడిపి నాయకులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి భేటీ అయ్యారు. బుధవారం మంగళగిరిలోని పవన్ కళ్యాణ్ ని కలిశారు. మాగుంట రాఘవ్, ఒంగోలు నేతలు, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షుడు షేక్ రియాజ్ ఉన్నారు. తిరుపతి లోక్ సభ స్థానం బీజేపీ అభ్యర్థి వరప్రసాద్ కూడా పవన్ కళ్యాణ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఏకగ్రీవంగా ఎన్నుకున్న బార్ అసోసియేషన్ సభ్యులు..




**తిరువూరు,కలంకౌంటర్ :** తిరువూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుని గా పట్టణానికి చెందిన వాకదాని లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగా ఎన్నుకున్న బార్ అసోసియేషన్ సభ్యులు.. వైస్ ప్రెసిడెంట్ గా ఏ. జీవన్ బాబు, ప్రధాన కార్యదర్శిగా గౌసిద్దీన్ , కోశాధికారి గా దూపుకుంట్ల జ్వాలా నరసింహారావు లను ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు బార్ అసోసియేషన్ ఎలక్షన్ ఆఫీసర్ మేకల.రవి తెలిపారు.. నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన సహచర న్యాయవాదులు.. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకదాని లక్ష్మీ నారాయణ, ప్రధాన కార్యదర్శి గౌసిద్దిన్ మాట్లాడుతూ తిరువూరు కు సబ్ కోర్టు తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## స్తూల నమోదు నిష్పత్తి లో భాగంగా పిల్లల వివరాలు సేకరణ



**గానుగపాడు (తిరువూరు రూరల్),కలంకౌంటర్ :** వచ్చే విద్యా సంవత్సరానికి నూతన ప్రవేశాలకుగాను స్తూల నమోదు నిష్పత్తి (జి. ఈ. ఆర్ )లో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ ఎమ్ వై. ప్రసన్న బుధవారం స్థానిక అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి 5 ఏళ్ళు పూర్తయిన పిల్లల వివరాలను సేకరించారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు యం. రాం ప్రదీప్, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫారం-7,8 లను వేగవంతంగా పరిష్కరించాలి




**ఏలూరు, కలంకౌంటర్ :** పెండింగ్ లో ఉన్న ఫారం-7,8 లను వేగవంతంగా పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో పెండింగ్ లో వున్న ఫారం-7,8 ల ధరఖాస్తుల పరిష్కారం, రాజకీయ పార్టీలకు అనుమతులజారీ, సి విజిల్ ద్వారా అందే పిర్యాదుల పరిష్కారం, ఎలక్షన్ సీజర్ మేనేజ్ మెంట్ సిస్టాన్ని పరిష్టంగా అమలు పరచడం తదితర అంశాలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ టి. శ్రీపూజ, జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి పాల్గొన్నారు. ఈ సందర్బంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ, ముందస్తు ఏర్పాట్లు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా అమలు పరిచే అంశాల్లను ఆయన సమీక్షించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి జిల్లాలో సి విజిల్ అమలు తీరును వివరించారు. సమావేశంలో రిటర్నింగ్ అధికారులు ఎంఎస్ కె ఖాజావలి, కె. అద్దయ్య, ఎం. ముక్కంటి, వై. భవానీ శంకరి, కె. భాస్కర్, నోడల్ అధికారులు డిటిసి ఎస్. శాంతకుమారి, జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, జిల్లా పంచాయితీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్, ఉద్యాన శాఖ డిడి రామ్మోహన్, జిల్లా ఖజానా అధికారి టి. కృష్ణ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్ఎస్ కృపావరం, ఎపి ఐఐసిజెడ్ఎం కె. బాబ్జితదితరులు పాల్గొన్నారు.

## డాల లక్ష్మమ్మకు నివాళులర్పించిన ఇంటూరి రాజేష్



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు పట్టణం 14వార్డు లో మంగళవారం జరిగిన ఆటో ప్రమాదంలో మృతి చెందిన డాల లక్ష్మమ్మ కు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ధైర్యం చెప్పారు. తరువాత వలేటివారిపాలెం మండలం సింగిమనేని పల్లె గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన ప్రసాద్ తల్లి దశదిన కర్మ కి హాజరై నివాళులర్పించారు

# వై వి సుబ్బారెడ్డితో మోగిన దక్షిణంలో ఎన్నికల ప్రచారం






**విశాఖపట్నం,కలంకౌంటర్ :** దక్షిణంలో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా వాసుపల్లి గణేష్ కుమార్ ప్రచార శంఖం ను పెద్దలు వై వి సుబ్బారెడ్డి పూరించారు. ఆనవాయితీగా 35వ వార్డు పూర్ణ మార్కెట్ కనకదుర్గమ్మ ఆలయంలో విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఉత్తరాంధ్ర సమన్వయకర్త, రాజ్యసభ సభ్యుడు వై వి సుబ్బారెడ్డి చేతుల మీదుగా పూజలు చేసి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తన ప్రచారాన్ని ఆరంభించారు. 35 వ వార్డులో రథసారదులుగా వార్డు అధ్యక్షుడు ఆలుపున కనక రెడ్డి, సీనియర్ నాయకులు ఆది విష్ణు రెడ్డి, వాసర్ల సుబ్రహ్మణ్యం సమక్షంలో కొబ్బరికాయ కొట్టి ప్రచార రథాన్ని కదిలించారు. ముందుగా వైవి సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ చంద్రబాబు పవన్ కళ్యాణ్ బిజెపి పార్టీతో కలిసి కూటమి పేరుతో వైసిపి పై దాడి చేయడానికి వస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని నాశనం చేసే పార్టీతో జత కట్టిన కూటమికి ప్రజల ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి ఇక్కడ నుండే పాలన చేస్తారని చెప్పారన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకించి ముందుగా పోరాటానికి మద్దతు ఇచ్చిన పార్టీ వైసిపి అని గుర్తు చేశారు. ఈసారి ఎన్నికలు పెత్తందారులకు పేదలకు మధ్య జరుగుతున్నాయని, ప్రజల శ్రేయస్సు సంక్షేమానికి పథకాలు రూపాయి అవినీతి లేకుండా ప్రజల ఖాతాల్లోకి నేరుగా చేర్చిన వైసీపీని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని అభ్యర్థించారు. దక్షిణంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ను అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని, అలానే విశాఖ ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీని గెలిపించుకునేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్న ప్రభుత్వాన్ని బలపరచాలని కోరారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ దక్షిణంలో మునుపెన్నడూ లేని అభివృద్ధి జరిగిందని, 70 వేల గడపలకు 20,500 ఇల్లు పేదలకు అందించిన ఘనత వైసిపి ప్రభుత్వాన్ని గుర్తు చేశారు. 175 నియోజకవర్గాల్లో దక్షిణ నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో ఉంచాలని ప్రజలను కోరారు. ఇక్కడ దుర్గమ్మ వారి ఆశీస్సులతో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని మళ్లీ అమ్మవారి ఆశీస్సులు ప్రజలు దీవెనలతో జగనన్న రెండోసారి ముఖ్యమంత్రిగా తాను ఎమ్మెల్యేగా మళ్లీ కచ్చితంగా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. విశాఖ, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రంలో వాడి వినిపించేందుకు ఇక్కడి ఎంపీగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీ ని రెండు లక్షల మెజార్టీతో మనమంతా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ మాట్లాడుతూ డైనమిక్ లీడర్ వాసుపల్లి గణేష్ కుమార్ చేస్తున్న సేవలు, జగనన్న అందించిన సంక్షేమ అభివృద్ధి ఈ ప్రాంతంలోనే కాకుండా రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో 175 కూడా ప్రజలు ఆశీర్వచనాలు అందిస్తారని అన్నారు. మహిళలకు బీసీలకు మైనార్టీలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ సముచిత స్థానం కల్పించిన సీఎం జగన్ మోహన్ రెడ్డి నీ మళ్లీ ముఖ్యమంత్రినీ చేసుకోవాలన్నారు. ఎవరు ఎన్ని కుతంత్రాలు చేసినా జగన్ మోహన్ రెడ్డిని ఎదుర్కోవడం సాధ్యం కాదన్నారు. విజయోత్సవ ర్యాలీగా సాగిన ప్రచార యాత్రలో ప్రజలు ఎక్కడికక్కడ హారతులు పడుతూ పూల వర్షం కురిపించారు. ఇక దక్షిణ వైసీపీ శ్రేణులు ఆనంద హేళతో నృత్యాలు చేసి వాసుపల్లి ప్రచార యాత్రకు వన్నె తెచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గొలగని హరి వెంకట కుమారి, వైసిపి జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, గ్రంథాలయ చైర్మన్ కొండ రాజీవ్ గాంధీ, నియోజకవర్గ పరిశీలకులు ద్రోణం రాజు శ్రీ వాత్సవ్, వైసీపీ సీనియర్ నాయకులు డాక్టర్ జహీర్ అహ్మద్, గరికిన గౌరీ, కార్పొరేటర్లు తోట పద్మావతి, కోడిగుడ్ల శ్రీధర్ పూర్ణిమ, చెన్నా జానకిరామ్, మాసిపోగు మేరి జోన్స్, కోడూరు అప్పల రత్నం, భారీ సంఖ్యలో దక్షిణ నియోజకవర్గ వైసిపి శ్రేణులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ నాయకత్వానికే ప్రజల మద్దతు

● నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్





**గుంటూరు,కలంకౌంటర్ :** స్వచ్ఛమైన , నీతివంతమైన పాలన జనసేనాని పవన్ కళ్యాణ్ తోనే సాధ్యమని , రాష్ట్ర వ్యాప్తంగా పవన్ కళ్యాణ్ నాయకత్వానికే ప్రజలు పూర్తిస్థాయిలో మద్దతు తెలుపుతున్నారని నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ అన్నారు. బుధవారం వీరమహిళ ఆషా , రెల్లి నేత సోమి ఉదయ్ కుమార్, బొందిలి నాగేంద్ర సింగ్ ల ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ , యస్సి ఎస్టీ వర్గానికి చెందిన మహిళలు , యువకులు పెద్దఎత్తున జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి నేరేళ్ళ సురేష్ పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ కులమతాలకతీతంగా ప్రజలు జనసేన పార్టీ వెంట నడుస్తున్నారన్నారు. వైసీపీ దురాగతాలను క్షేత్రస్థాయిలో తిప్పికొట్టిన జనసేన పార్టీకి ప్రజల నుంచి పెద్దఎత్తున లభిస్తుందన్నారు. వైసీపీ పేరు వింటేనే ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. వైసీపీ అధినేత దగ్గర నుంచి కిందిస్థాయి నేతల వరకు ఎవరి పరిధిలో వాళ్ళు రాష్ట్రాన్ని దోచుకున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రం నుంచి వైసీపీని తరిమేసేందుకు ప్రజలంతా ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు చింతా రేణుక రాజు, రెల్లి యువనేత సోమి ఉదయ్ కుమార్, నగర సంయుక్త కార్యదర్శి బొందిలి నాగేంద్ర సింగ్, 3 డివిజన్ అధ్యక్షులు మాదాస్ శేఖర్,54 డివిజన్ అధ్యక్షులు వెజ్ రాజేష్ కన్నా, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# రంగారావుని పరామర్శించిన బుర్రా





**కందుకూరు,కలంకౌంటర్ :** అనారోగ్యం తో బాధపడతున్న వాసవి నగర్ అధ్యక్షులు రంగారావు ని బుధవారం వాసవి నగర్ లో రంగారావు గృహము నందు కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ పరామర్శించారు. వారం రోజుల క్రితం ఎంతో ఆరోగ్యంగా ఉన్నారని, తాను వాసవి నగర్ కు వచ్చినప్పుడు తన ని ఘనంగా సన్మానించారని, దగ్గరుండి పూజా కార్యక్రమాలు జరిపించాలని మధుసూదన్ యాదవ్ అన్నారు. ఇంతలోనే రంగారావు అనారోగ్యానికి గురికావడం తనను ఎంతగానో కలిసి వేసిందని అన్నారు. రంగారావు ఆరోగ్యం కుదుట పడాలని ఆయన ఆకాంక్షించారు. మధుసూదన్ యాదవ్ వెంట వైస్సార్సీపీ నాయుకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలోనే మంచి స్కోర్ తో నాకు ఏ ప్లస్ గ్రేట్ సాధించుకోవడం గర్వంగా ఉంది

● ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రవి కుమార్




**కందుకూరు,కలంకౌంటర్ :** టి.ఆర్ .ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహింపబడింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టర్ ఎం. రవికుమార్ మాట్లాడుతూ సమిష్టి కృషి ఫలితంగా కళాశాలకు రాష్ట్రస్థాయిలోనే మంచి స్కోర్ తో కూడిన నాక్ ఏ ప్లస్ గ్రేడ్ సాధించుకోవడం జరిగిందని విద్యార్థులందరూ ఈ స్ఫూర్తిని అందిపుచ్చుకొని తమ శక్తి సామర్థ్యాలను సంపూర్ణంగా వినియోగించుకొని భవిష్యత్తులో ఉన్నత రంగాలలో స్థిరపడాలని ఆకాంక్షించారు.విద్యార్థులందరూ తాము మంచి స్థానాల్లో నిలవడమే కాకుండా భవిష్యత్తులో కళాశాల తోడ్పాటుకి వెన్నుదన్నుగా నిలబడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఒంగోలు ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కళ్యాణి మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవికుమార్ ఆధ్వర్యంలో కళాశాల మంచి గ్రేడును సాధించటం డాక్టర్ ఎం రవి కుమార్ సంకల్ప బలానికి,స్టాఫ్, విద్యార్థులందరి కృషికి నిదర్శనమని, రవికుమార్ నాయకత్వంలో కళాశాల మరింత అభివృద్ధి పథంలో దూసుకు వెళుతుందని అన్నారు. కళాశాల ఆంగ్ల అధ్యాపకులుమరియు ఐ క్యు ఏసి కోఆర్డినేటర్, డాక్టర్ పి రాజగోపాల్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు, నరేంద్ర. తెలుగు లెక్చరర్ డాక్టర్ కె.సుజాత విద్యార్థులకు సూచనలు సలహాలు అందజేశారు.టి. ఆర్ ఆర్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర అధ్యాపకులుగా సేవలందిస్తూ ఇటీవలే తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీకి అసోసియేట్ ప్రొఫెసర్ గా ఎంపికైన డాక్టర్ సిహెచ్. శంకర్రావు జీ. సి.జీ. టీ. ఏ. స్టేట్ జనరల్ సెక్రటరీ, డాక్టర్ శ్రీనివాస రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ రవికుమార్ ను ఘనంగా సన్మానించి. విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. బదిలీపై వెళ్లిన అర్థశాస్త్ర అధ్యాపకులు, డాక్టర్ సిహెచ్ శంకర్ రావులను సత్కరించడం జరిగింది.

## ఇంటికి కిలో బంగారమిచ్చినా మీకు ఓటమి తప్పదు జగన్! - నారా లోకేష్

**విజయవాడ,కలంకౌంటర్ :** అయిదేళ్ల అరాచకపాలనతో విసిగిపోయిన జనం... జగన్ ను శాశ్వతంగా తాడేపల్లి ప్యాలెస్ లో బంధించాలని నిర్ణయానికొచ్చిన నేపథ్యంలో చీప్ ట్రిక్స్ తో ప్రజాభీష్టాన్ని తారుమారు చేయాలని చూస్తున్నారు. ఎన్నికల్లో ఎలాగూ గెలవడం సాధ్యం కాదని తెలిపోవడంతో తాయిలాలతో ఓటర్లను ఏమార్చే ప్రయత్నం చేస్తున్నారు. రేణిగుంటలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి చెందిన గోడౌన్ లో రాష్ట్రవ్యాప్తంగా పంపకానికి సిద్ధంగా ఉన్న చేతి గడియారాలు, స్పీకర్లు, విసనకర్రలతో పాటు మొత్తం 52 రకాల వస్తువుల డంప్ ను అధికారులు పట్టుకున్నారు. టిడిపి ఫిర్యాదు చేస్తే వైసిపి తాయిలాల డంప్ నైతే పట్టుకున్నారు...మరి ఇసుక, లిక్కర్ లో జగన్ దోచుకొని ఎన్నికల్లో పంచడానికి సిద్ధంచేసిన డబ్బుల డంప్ ను ఎప్పుడు పట్టుకుంటారు? ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇంటికి కేజి బంగారం ఇచ్చినా ప్రజల్లో మీపై నెలకొన్న ప్రజాగ్రహజ్వాలలను అడ్డుకోవడం సాధ్యం కాదన్న విషయాన్ని జగన్ గుర్తించాలి.

## ఆరోగ్యం తోనే విద్య - ఎంఈఓ నాగరాజు




**వత్సవాయి (ఎన్ టి ఆర్ జిల్లా),కలంకౌంటర్ :** స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న అవకాశాలను వినియోగించుకొని విద్యాధికులు కావాలని మండల విద్యాశాఖాధికారి ఎల్ నాగ రాజు అన్నారు. మంగళవారం వత్సవాయి మండలం పరిధి లోని మొక్కపేట జడ్పీ హైస్కూల్లో నిర్వహిస్తున్న సీజనల్ హాస్టల్ ను ఆయన సందర్శించారు ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ విద్య యొక్క ఆవశ్యకతను బాల బాలికలకు విశదీకరించారు అనంతరం కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసిన సానిటరీ న్యాప్కిన్స్ను ఇంచార్జ్ హెచ్ ఎం పిచ్చేశ్వరితో కలిసి పంపిణీ చేశారు. సంస్థ నిర్వాహకులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలబాలికలు ఆరోగ్యం గా ఉన్నపుడే విధ్య మీద మనస్సు లగ్నం చేయగలుగుతారని తెలిపారు. తమ సంస్థ విధ్య , వైద్య రంగాలలో కృషి చేస్తుందని తెలిపారు . ఈ కార్యక్రమములో కృష్ణయ్య , పలువురు పాఠశాల సిబంది, ట్రస్ట్ సిబంది పాల్గొన్నారు

## ఇంటింటికి బి ఎస్పీ

**తిరువూరు,కలంకౌంటర్ :** తిరువూరు మండలం ముష్టికుంట గ్రామంలో నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లక్కెపోగు వందన కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికి బిఎస్పీ కార్యక్రమం నిర్వహించిన తిరువూరు నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ప్ర త్తిపాటి మల్లన్న.ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ స్థాపికులు కాన్షిరాం. మాయావతి.బహుజన సమాజ్ పార్టీ సిద్ధాంతాలు బావ జలాలను గ్రామంలో అన్ని వర్గాల ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ మేనిఫెస్టో పత్రాలను ప్రజలకు అందించిన మల్లన్న. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరిన సుబ్బారెడ్డి



**కందుకూరు,కలంకౌంటర్ :** ఉలవపాడు మండలం ఉలవపాడు మాజీ జడ్పీటీసీ మల్లవరపు పద్మావతి భర్త మల్లవరపు సుబ్బారెడ్డి, ఈరోజు వైసీపీ పార్టీకి రాజీనామా చేసి నెల్లూరు పార్లమెంట్ టిడిపి జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి శ్రీ వేమిరెడ్డిప్రభాకర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలుపునకు కృషి చేస్తానని తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు..

**మచిలీపట్నం,కలంకౌంటర్ :** పదవ తరగతి పరీక్షలు పదిలంగా ము గిశాయి. కృష్ణాజిల్లాలో 25,434 మంది రెగ్యులర్ విద్యార్థుల గాను 21038 మంది హాజరయ్యారు. జిల్లావ్యాప్తంగా 396 మంది గైర్హాజరయ్యారు. 98.15% పది పరీక్షలకు హాజరయ్యారు. 1.85% విద్యార్థులు గైర్హాజరయ్యారు. ప్రైవేట్ గా అభ్యర్థులు 1,552 మందికి గాను 745 మంది పరీక్షకు హాజరయ్యారు. 807 మంది విద్యార్థులు గైర్హాజరైనట్టు డీఈవో తెలిపారు. ప్రైవేట్ విద్యార్థులు 48% హాజరు కాగా, 52 శాతం మంది గైర్హాజరైనట్లు తెలిపారు. జిల్లాలో వివిధ కేంద్రాల్లో డీఈఓ నాలుగు సార్లు ఆకస్మిక పర్యటనలు నిర్వహించారు.

# సాగునీటి రంగాన్ని నాశనం చేసిన సీమ ద్రోహి జగన్ రెడ్డి



(మొదటి పేజీ తరువాయి)

నష్టపోయారో గుర్తు చేసుకోవాలి. రూ.12 లక్షల కోట్లు అప్పులు చేశాడు. సంపద నిలిచించి...ఆదాయం తగ్గిపోయింది. ఇవన్నీ సజావుగా సాగాలంటే కేంద్ర సాయం కావాలనే మూడు పార్టీలు కలిసి వస్తున్నాయి. మైనారిటీ సోదరులకు చెప్తున్నా...40 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా...జగన్ 10 ఏళ్లుగా ఉన్నాడు. ఐదేళ్లుగా కేంద్రంలో అన్ని బిల్లులు జగన్ మద్దతు తెలిపి ఇప్పుడు నన్ను విమర్శిస్తున్నాడు. ముస్లింలకు ఇచ్చిన హామీలు జగన్ నెరవేర్చాడా.? రాష్ట్ర ప్రయోజనాల కోసం మేము కలిస్తే మమ్మల్ని ప్రశ్నిస్తావా.? ఎన్డీయేలో ఉన్నప్పుడు కూడా గతంలో ఏ మైనారిటీ, ముస్లింకు అన్యాయం జరగలేదు. ఉర్దూను రెండవ బాషగా, ఉర్దూ యూనివర్సిటీ, షాదీఖానా, దుకాన్ మకాన్, రంజాన్ తోఫాను అమలు చేశాం. మైనారిటీలకు జగన్ ఏ పథకమూ అమలు చేయలేదు..బీసీలకు పథకాలు రద్దు చేశాడు. ఎస్సీలను చంపి డోర్ డెలవరీ చేసింది. బీసీల భూముల కబ్జాను చేసిన పార్టీ వైసీపీ. వైసీపీ నేతల వేధింపులతో ఒంటిమిట్టలో సుబ్బారావు కుటుంబం, నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. పలమనేరులోనే మిస్బా ఉదంతం నా కళ్ల ముందు తిరుగుతూనే ఉంది. ఒక మైనారిటీ అమ్మాయి చదవుకోవడానికి అవకాశం లేదా.? వైసీపీ నాయకులు మిస్బాను వేధించి చదువుకోకుండా చేయడంతో ఆత్మహత్య చేసుకుంది. మిస్బా కుటుంబానికి ఇచ్చిన హామీని కూడా వైసీపీ నేతలు విస్మరించారు. మళ్లీ వైసీపీకి ఓటేస్తే మిస్బాకు ఏం జరిగిందే అదే మీ పిల్లలకు జరుగుతుంది. 3 పార్టీల నేతలు, కార్యకర్తలను కోరుతున్నా...175 అసెంబ్లీ, 25 ఎంపీ స్థానలు గెలవాలి. ఎన్డీయే లక్ష్యం 400కు పైగా ఎంపీ స్థానాలు, రాష్ట్రంలో 24 ఎంపీ స్థానాలు రావాలి. రాష్ట్రంలో 160కి పైగా ఎమ్మెల్యే స్థానాలు గెలుస్తున్నాం. ఎంపీగా దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యేగా అమర్నాథ్ ను గెలిపించాలి. మీ అందరి బంధువు అమర్నాథ్ రెడ్డి. దోపిడీ విధానాన్ని అరికట్టాలంటే అమర్నాథ్ రెడ్డిని గెలిపించాలి. మామిడి మార్కెట్ లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మోడల్ మార్కెట్ ను అధికారంలోకి రాగానే పూర్తి చేస్తాం. వి.కోటలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, మహిళా ఉర్దూ కాలేజీకి నిధులు కేటాయిస్తే ఈ ప్రభుత్వం నిలిపేసింది. మన ప్రభుత్వం రాగానే పూర్తి చేస్తాం. కౌండిన్య నదిపై చెక్ డ్యాములు నిర్మిస్తాం. ఏనుగుల సమస్య ఉంది..ఆ సమస్య పరిష్కారం కావాలంటే టీడీపీ గెలవాలి. ఇక్కడ పనికిమాలిన ఎమ్మెల్యే ఉన్నాడు..ఈ నియోజకవర్గానికి ఏమైనా చేశాడా.? హంద్రీనీవా నీళ్లు తెచ్చాడా...కానీ ఇసుకంతా తవ్వుకుని బెంగళూరు తరలించారు. క్వారీల యజమానుల నుండి డబ్బులు వసూలు చేస్తాడు. ఏ పని చేయాలన్నా 15 శాతం కమీషన్ కట్టాలి..అందుకే ఆయన్ను 15 శాతం కమీషన్ ఎమ్మెల్యే అంటారు. రూ.5 కోట్ల విలువ చేసే శివాలయం భూమిని మాయం చేశారు. మసీదుల భూమలు కూడా కొట్టేస్తాడు. గంగమ్మతోపు వద్ద గంగవరంలో కోట్లు విలువ చేసే భూముల్ని కొట్టేశాడు. జనార్ధన్ నాయుడుకు చెందిన క్వారీని కబ్జా చేసి దోచుకుని రూ.35 లక్షల కరెంట్ బిల్లులు కూడా కట్టాలని బెదిరించాడు. వైసీపీ అక్రమాలను ప్రశ్నించిన ముగ్గురు విలేకరులపై దాడి చేసి వారిపైనే కేసులు పెట్టారు. అన్ని సర్వేలు మనమే గెలుస్తామని ఘోషిస్తున్నాయి. మొన్నటిదాకా వైనాట్ కుప్పం అని జగన్ అన్నాడు...నేను సవాల్ విసురుతున్నా వైనాట్ పులివెందుల.? వివేకాను ఎవరు చంపారో వైసీపీ నేతలు సమాధానం చెప్పి ఓట్లు అడగాలి. మీ బాబాయిల గతి కూడా ఏమవుతుందో ప్రజలు ఆలోచించాలి. ఓటుకు రూ.10 వేలు ఇస్తాడు...ఆ అవినీతి డబ్బులు మాకొద్దు అని ఛీ కొట్టండి. కాకినాడ శివాలయంలో పూజారిపై దాడి చేశారు. కొట్టడం, తిట్టడం, దూషించడం బయటపడ్డాక రాజీ చేయడం...ఇదీ వారి నైజం. వైసీపీ వస్తే మీ భూమి రికార్డులకు కూడా రక్షణ ఉండదు..ప్రాణాలకు రక్షణకు ఉండదు. దుర్మార్గులతో పోరాడుతున్నాం...మే 13వ తేదీ వరకూ అందరూ పోరాడండి. అందరినీ కాపాడుకునే బాధ్యత ఎన్డీయే కూటమి తీసుకుంది.

**పార్టీలో చేరిక :-** ప్రజాగళం సభలో నియోజకవర్గానికి చెందిన....ఈడిక సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణమూర్తి, కౌన్సిలర్ బీఆర్ కుమార్, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీరాములు రెడ్డి, సీనియర్ నేతలు గోవిందరెడ్డి, నందకుమార్, తదితరులు పార్టీలో చేరారు. వీరికి చంద్రబాబు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు

# ఘనంగా ప్రపంచ రంగస్థల దినోత్సవం



**ఒంగోలు,కలంకౌంటర్ :** బుధవారం సాయంత్రం స్థానిక ఒంగోలులోని సి.వి.యన్.రీడింగ్ రూం ఆవరణలో శ్రీ నాగినేని నరసింహారావు వె-ుమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ రంగస్థల దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈసభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న అన్న నల్లూరి వెంకటేశ్వర్లులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అనేక రూపాలలో నాటకాన్ని ప్రోత్సహించడం,ప్రజలకు నాటకం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కలిపించడం,విస్తృత స్థాయిలో నాటక సంస్థలను ప్రోత్సహించడంలో ప్రభుత్వాలు మరియు ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించి వారి ద్వారా నాటకరంగాన్ని అభివృద్ధి చేయడం మంచిదని వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈసభకు డా సంతవేలూరి కోటేశ్వరరావు అధ్యక్షత వహించగా సంస్థ అధ్యక్షులు మిడసల మల్లిఖార్జునరావు సభా పరిచయం చేయగా,ఆత్మీయ అతిథులుగా పాల్గొన్న పరాంకుశం కేశవాచార్యులు మాట్లాడుతూ మానసిక ఉల్లాసంకోసం నాటకాన్ని ఆస్వాదింపజేయడం,నాటకం ద్వారా పొందుతున్న మానసిక ఉల్లాసాన్ని ఇతరులతో పంచుకోవడం ద్వారా సమాజానికి మేలు జరుగుతుందని చెప్పారు. నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ ప్రసంగిస్తూ "కావ్యేషు నాటకం రమ్యమ్" అన్నది భారతీయ సాహిత్యంనుండి పుట్టిన అతి రమణీయమైన వాక్యమని, కావ్యాలలో నాటకానికున్న ప్రాధాన్యతనీ, ప్రాచుర్యాన్నీ తెలియజెప్పే గొప్ప ప్రక్రియని తెలిపారు. నాటకరంగ సంస్థలను, కళాకారులను ఆదుకోవడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యమని కళామిత్రమండలి జాతీయ.అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, సంస్థ కార్యదర్శి కనమాల రాఘవులు, డా కె సీతా రామయ్య, ఆర్ సదానందరావు,జి.మస్తానయ్య, కుర్రా ప్రసాద్ బాబు,తంగెళ్ళనాగభూషణం,పి.వెంకటేశ్వర్లు రాయపాటి ఆశీర్వాదం తదితరులు ప్రసంగించారు. ఈకార్యక్రమంలో ముందు చందూ డ్యాన్స్ అకాడమీ చిన్నారులు చేసిన నృత్యాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం కళా పోషకులు, యువ పారిశ్రామిక వేత్త కుందురు పుల్లారెడ్డిని సంస్థ పక్షాన ఘనంగా సత్కరించారు..చివరలో సంస్థ పక్షాన కళాకారులందరిని నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

# వైసీపీ నుండి టీడీపీలోకి వలసలు



**మద్రిపూడి, కలంకౌంటర్ :** సీఎం జగన్మోహన్ రెడ్డి అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలు నచ్చక నియోజకవర్గ పరిధిలో గ్రామాల నుంచి టిడిపిలోకి వలసలు పెరిగాయని కొండపి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మండలంలోని చిమట గ్రామానికి చెందిన పలువురు బుధవారం వైసీపీ నుండి టిడిపిలో చేరే కార్యక్రమంలో ఎమ్మెల్యే టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్యతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడింది తెలుగుదేశం పార్టీ అని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు ఇటీవల మహానాడులో ప్రకటించిన బాబు సూపర్ సెక్స్ అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుందన్నారు. అభివృద్ధి సంక్షేమం తెలుగుదేశం పార్టీకి రెండు కళ్ళు లాంటివని రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం పాటుపడింది తెలుగుదేశం పార్టీ అని యువ నాయకులు సత్య అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా స్వామిని మూడోసారి గెలిపించి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా నిలపాలని కోరారు. అలానే ఎంపీ అభ్యర్థిగా మాగుంటశ్రీనివాసరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నరసారెడ్డి, వీరనారాయణ, ఎర్రమోతు శ్రీనివాసులు, మాజీ జడ్పిటిసి సభ్యులు నరసింహారావు తోపాటు చిమట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# బీ.సీ భవన్ కు శంకుస్థాపన చేసిన శేకుబోయిన సుబ్రహ్మణ్యం





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక మచిలీపట్నం పెయిం టర్స్ కాలనీలో బుధవారం బీ.సీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం బి.సి భవన్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటివరకు బి.సి భవన్ లేదన్నారు. బీ.సీ సంక్షేమ సంఘాలు అద్దె భవనాలలో కార్యాలయాలను నడుపుకోవడం జరిగిందన్నారు. బీ.సీలు వారి కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి సొంత భవనాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. స్థలాన్ని కేటాయించడం పట్ల సుబ్రమణ్యం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. బి.సి కార్యాలయంతో పాటు, ఫంక్షన్ లు నిర్వహించుకునేందుకు వీలుగా బీ.సీ భవన్ నిర్మాణాన్ని చేపడుతున్నట్లుగా సుబ్రమణ్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా బి. సి. నాయకులు పాల్గొన్నారు.

# త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ కవాతు



**కొండపి,కలంకౌంటర్ :** సిఐ పాండురంగారావు ఆధ్వర్యంలో మండల పరిధిలోని పెద్ద కళ్ళకుంట, కొండేపి,పెట్లూరు పలు గ్రామాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో బిఎస్ఎఫ్, సివిల్, స్పెషల్ పార్టీ పోలీసులు కవాతు నిర్వహించి ఎన్నికలపై అవగాహన కల్పించారు. ఎన్నికల్లో ఎలాంటి గొడవలకు తావివ్వకుండా ప్రశాంతంగా ముగిసేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# చంద్రబాబుతో కంచర్ల మాటామంతి



**కందుకూరు,కలంకౌంటర్ :** కుప్పం పర్యటన ముగించుకొని ప్రజాగళం సభల ద్వారా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించడానికి బయల్దేరిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాన్య శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి కుప్పం హెలిపాడ్ వద్దకేగి తూర్పు రాయలసీమ పట్టభద్రుల శాసన మండలి సభ్యులు, కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ అధ్యక్షులు డా.కంచర్ల శ్రీకాంత్ సాదర వీడ్కోలు పలికారు. కుప్పం నియోజకవర్గంలో లక్ష ఓట్ల మెజార్టీ దిశగా కష్టపడి పనిచేస్తున్నామని ఎమ్మెల్సీ శ్రీకాంత్ చంద్రబాబు నాయుడుకి వివరించారు.

# ఆకట్టుకున్న చతుర్యుగ మూర్తుల కళ్యాణం



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** జగద్గురు శ్రీ రామానుజాచార్య సంస్థాన్ ప్రథమ వార్షికోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న దయాకుంభ్ కార్యక్రమాలలో భాగంగా బుధవారం నిర్వహించిన చతుర్యుగమూర్తుల కళ్యాణం భక్తులను ఆకట్టుకుంది. కృతయుగం, త్రేతాయుగం, ద్వాపరయుగం, కలియుగంలలో అవతరించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి, శ్రీ సీతారాములు, శ్రీ రుక్మిణి కృష్ణులు, శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దివ్య మూర్తుల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. శ్రీమదష్టాక్షరి జీయర్ స్వామి అనుగ్రహ భాషణం చేశారు. శ్రీమాన్ గుదిమెళ్ళ శ్రీకర రామానుజ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుడ్ మార్నింగ్ స్కంధపురి



**కందుకూరు,కలంకౌంటర్ :** గుడ్ మార్నింగ్ స్కంధపురి అంటూ కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో వైయస్సార్ సిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ పర్యటన సాగింది...ఉదయం వ్యాహ్యా ళికి వచ్చిన బుర్రా మధుసూదన్ ను చూచిన వివిధ వర్గాల ప్రజలు నమస్తే మధన్న, గుడ్ మార్నింగ్ మధు సార్ అంటూ ఉత్సాహంగా పలకరించి షేక్ హ్యాండ్స్ ఇచ్చి ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. ముందుగా నాగేశ్వరరావు టీ కొట్టు దగ్గర తేనీరు స్వీకరిస్తూ అక్కడ గుమ్మికూడిన ప్రజల సమస్యల్ని తెలుసు కుంటూ సామాన్యులతో కలిసి పోయారు. ఆ చుట్టుపక్కల ఉన్న చిల్లర వర్తకులను దుకానదారులను అరటిపండు బండ్ల వారిని పూలకొట్లు వారిని పలకరిస్తూ చిరునవ్వు తో కందుకూరు ప్రజలకు గుడ్ మార్నింగ్ చెప్తూ సాగారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు షేక్ రఫీ, ముప్పవరపు కిషోర్, వల్లూరు కోటేశ్వరరావు, వేణు, సురేష్ తదితరు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒక్క ఓటు తో మంచి నాయకున్ని ఎన్నుకోవచ్చు - నోడల్ ఆఫీసర్ విక్టోరియా రాణి



**కొండపి, కలంకౌంటర్ :** కొండపి మండలం కట్ట వారి పాలెం లో గ్రామంలో ఓటరు అవగాహన ర్యాలీ కార్యక్రమం కొండపి నోడల్. ఆఫీసర్. విక్టోరియా రాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి ఒక్కరూ. స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని ఓటు ఎంత విలువైందని ఒక్క ఓటుతో మంచి నాయకుల్ని ఎంచుకోవచ్చు అని నోడల్ ఆఫీసర్ విక్టోరియారాణి తెలిపారు. కట్టవారిపాలెం గ్రామంలో ప్రజలకు.ఓటు విలువల గురించి తెలియజేశారు. 81 సంవత్సరాలు దాటిన వృద్ధులకు. ఎలక్షన్ కమిషన్ బ్యాలెట్ ఓటు కల్పించిందని బ్యాలెట్ ఓటు ఎలా వేయాలి అని వృద్ధ ఓటర్లకు అవగాహన. తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు. పాల్గొన్నారు

# పెద్దకల్లేపల్లి దేవాలయం హుండీ లెక్కింపు...



**పెదకళ్లేపల్లి,కలంకౌంటర్ :** కృష్ణాజిల్లా, మోపిదేవి మండలం, పెదకళ్లేపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ దుర్గా పార్వతీ సమేత శ్రీ నాగేశ్వర స్వామి వారి ఆలయంలో గల హుండీలను బుధవారం లెక్కించారు. ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో అవనిగడ్డ గ్రూప్ దేవాలయముల కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఆలయంలోని హుండీలను తెరచి లెక్కించారు. 29 రోజులు గాను 2,38,904 రూపాయల నగదు లెక్కింపులో వచ్చినట్లు చక్రధరరావు వెల్లడించారు.




నెమలి వేణుగోపాలస్వామి ఉత్సవాలలో భాగంగా, శ్రీ సీతా రామంజనేయ కళా పరిషత్ ఆధ్వర్యంలో, శ్రీ కృష్ణ రాయబారం నుండి పడక శీను తిరువూరు కళాకారులు ప్రదర్శించి ప్రజలను ఆకట్టుకున్నారు. పాత్రధారులు: కృష్ణుడుబీ గడ్డం సుబ్బారావు, దుర్యోధనుడు: రామవరపు సీత రామ ప్రసాద్ (తిరువూరు), అర్జునుడు: పాతకొట్టు మధుసూధన రెడ్డి

–తిరువూరు (ఎన్ టి ఆర్ జిల్లా),కలంకౌంటర్ :

# అనుమతి పొందిన హోర్డింగులను తొలగించవద్దు

- స్థానిక చట్టాలు,అనుమతుల మేరకు రాజకీయ ప్రకటనలు
- వీటికి అనుగుణంగానే రాష్ట్ర, జిల్లా స్థాయి పార్టీ కార్యాలయాల్లో హోర్డింగ్ల అనుమతి
- పార్టీల తాత్కాలిక కార్యాలయాల్లో 4x8 అడుగుల బ్యానర్, ఒక ఫ్లాగ్ కు అనుమతి
- ఇంటింటి ప్రచారానికి అనుమతులు జారీచేసే అంశంపై త్వరలో సరైన నిర్ణయం
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా




**గుంటూరు,కలంకౌంటర్ :** రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో శాశ్వత ప్రా తిపదికన ఉన్న రాజకీయ పార్టీల కార్యాలయాల్లో స్థానిక చట్టాలు, అను మతుల మేరకు ప్రస్తుతం ఉన్న రాజకీయ ప్రకటనల హోర్డింగులను తొలగించకుండా కొనసాగించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. బుధవారం వెలగపూడి సచివాలయం నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఎన్నికల నిర్వహ ణకు ముందస్తు చేస్తున్న ఏర్పాట్లను, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా అమలు తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సచివాలయంలో సమావేశం నిర్వహించిన సందర్భంగా పార్టీల శాశ్వత కార్యాలయాల్లో హోర్డింగులను తొలగించడంతో పాటు పలు సమస్యలను తమ దృష్టికి తేవడం జరిగిందన్నారు. ఎప్పటి నుండో శాశ్వత ప్రాతిపదిక ఉన్న పార్టీ కార్యాలయాల్లో అనుమతి పొంది ఉన్న హోర్డింగులను తొలగించకుండా కొనసాగించాలన్నారు. ఆ హోర్డింగుల నిర్మా ణాలు బలహీనంగా ఉంటే భద్రత దృష్ట్యా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం తాత్కాలిక ప్రా తిపదికన ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాల్లో 4X8 అడుగుల బ్యానర్, ఒక ఫ్లాగ్ ను అనుమతించాలన్నారు. రాజకీయ పార్టీలు నిర్వహించే కార్యక్రమాలకు ముందస్తు అనుమతి తప్పని సరని, అయితే ఇందుకు 48 గంటల ముందుగా సువిధా పోర్టల్లో ధరఖాస్తు చేసుకోవాల్సి ఉందన్నారు. కానీ కొన్ని అత్యవసర పరిస్థితిల్లో రాజకీయ పార్టీలు 48 గంటల ముందు ధరఖాస్తు చేసుకునేందుకు అవకాశం లేని పక్షంలో ఆఫ్ లైన్ ద్వారా కూడా అత్యవసర ధరఖాస్తులను స్వీకరించి, ఆ వివరాలు అన్నింటినీ ఎన్కోర్ పోర్టల్లో నమోదు చేసి సకాలంలో తగిన అనుమతులను జారీచేయాలని సూచించారు. ముందుగా అనుమతి పొందిన తదుపరే ఇంటింటి ప్రచారానికి వెళ్లాలనే నిబంధన అమలు దుస్సాధ్యమని, ఈ నిబంధనను పున: సమీక్షించాలని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ముక్త కంఠంతో కోరారన్నారు. ఈ నిబంధన అమ లు విషయంలో పలు రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాన్ని పరిశీలించ డంతో పాటు, భారత ఎన్నికల సంఘం దృష్టికి కూడా ఈ అంశాన్ని తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఈ అంశంపై త్వరలోనే సరైన నిర్ణయం తీసుకొని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు తెలియజేయడం జరుగు తుందని తెలిపారు.

# పన్నుల భారం లేని పరిపాలన అందిస్తా..

● టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు





**పుత్తూరు,కలంకౌంటర్ :** ప్రజాగళం ప్రచార కార్యక్రమంలో భాగంగా పుత్తూరు బహిరంగ సభలో పాల్గొన్న మాజీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వైసీపీ సర్కారుపై నిప్పులు చెరిగారు. ఎన్నికలు వస్తుండడంతో ముసుగు వీరుడు జగన్ మోహన్ రెడ్డి మొట్టమొదటిసారి తాడేపల్లి దాటి వస్తున్నాడని జగన్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల వద్ద ఆస్తి ఒక్క జగన్మోహన్ రెడ్డి దగ్గరే ఉందని మండిపడ్డారు. ఈయన తాను పేదవాడు అని చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. యువత కోసం 20లక్షల ఉద్యోగాలు ఎదురు చూస్తున్నాయని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. చిత్తూరు జిల్లా పుత్తూరులో నిర్వహించిన ప్రజాగళం ప్రచార సభలో ఆయన ప్రసంగించారు.

**పేదల కష్టాలు తెలియని వ్యక్తి జగన్ :** అధికారంలోకి వచ్చాక 60 రోజుల్లో మెగా డీఎస్సీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. "చదువుకున్న యువతకు ఒక్క ఉద్యోగమైనా వచ్చిందా? యువతకు ఉద్యోగాలు రావాలంటే ఎన్డీయేకు ఓటు వేయాలి. ఉన్నది లేనట్టు..లేనిది ఉన్నట్టు చెప్పే వ్యక్తి జగన్. ఆయనో అబద్ధాల కోరు. బోగస్ సర్వేలు చేయిస్తారు. రాజకీయాలకు పనికిరాడు. పేదల మనిషి ఎవరో, పెత్తందారు ఎవరో ప్రజలు తెలుసుకోవాలి. అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు తీసుకొస్తాం. టిడ్కో ఇళ్లు ఇవ్వకుండా పేదలను ఇబ్బంది పెట్టారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకే పొత్తు పెట్టుకున్నాం. కేంద్రంలో మళ్లీ బీజేపీనే అధికారంలోకి వస్తుంది. ఐదేళ్ల ప్రజల ఆవేదన. వచ్చే ఎన్నికల్లో అగ్నిగా మారాలని పిలుపునిచ్చారు. మేం ఉన్నప్పుడు ఐదేళ్లపాటు కరెంట్ ఛార్జీలు పెంచలేదు. పేదల కష్టాలు ఏమాత్రం తెలియని వ్యక్తి జగన్. రూ.60ల మద్యాన్ని రూ.200లకు అమ్ముతున్నారు. ఈ ఐదేళ్లలో మీ ఆదాయం పెరిగిందా..తగ్గిందా? పేదలను నిరుపేదలుగా మార్చిన పెత్తందారు జగన్. పేదల జీవితాల్లో వెలుగులు చూపించే బాధ్యత నాది. మహిళలను వేధించిన వారు బాగుపడినట్టు ఎక్కడా లేదు. ఎలాంటి ఆంక్షలు లేకుండా ఆడబిడ్డ నిధి ఇస్తాం. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తాం. అన్నదాత కింద రైతుకు ఏటా రూ.20వేలు ఇస్తాం. బీసీలకు 50 ఏళ్లకే పింఛను ఇస్తాం. మేం వచ్చాక ఐదేళ్ల పాటు కరెంటు ఛార్జీలు పెరగవు. చేనేత కార్మికుల కోసం ప్రత్యేక పాలసీ తెస్తాం. నగరిలో ప్రతి ఎకరాకు నీరిచ్చే బాధ్యత నాదని ప్రకటించారు.

**ముసుగు వీరుడు మొట్టమొదటిసారి తాడేపల్లి దాటి వస్తున్నాడు :** ప్రజాగళం ప్రచార కార్యక్రమంలో భాగంగా పుత్తూరు బహిరంగ సభలో పాల్గొన్న టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వైసీపీ సర్కారుపై నిప్పులు చెరిగారు. ఎన్నికలు వస్తుండడంతో ముసుగు వీరుడు జగన్ మోహన్ రెడ్డి మొట్టమొదటిసారి తాడేపల్లి దాటి వస్తున్నాడని జగన్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల వద్ద ఆస్తి ఒక్క జగన్మోహన్ రెడ్డి దగ్గరే ఉందని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుని మార్చే తేదీ మే 13. జగన్ అహంకారం కూలిపోయి, తాడేపల్లి ప్యాలెస్ ను బద్దలు కొట్టేది ఆ రోజే. సొంత తోబుట్టువునే అవమానించిన రాక్షసుడు జగన్. మహిళను బాధపెట్టిన ఎవరూ బాగుపడలేదని జగన్‌పై చంద్రబాబు ధ్వజమెత్తారు. పన్నుల భారం లేని పరిపాలన అందిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. జగన్ ప్రజల్ని గొర్రెలను కొన్నట్టుగా కొని ఇష్టానుసారం చేశారని, ముసుగు వీరుడు మొట్టమొదటిసారి తాడేపల్లి దాటి వస్తున్నాడని పంచ్‌లు వేశారు. 'అన్నా క్యాంటీన్' రద్దు చేసినవాడు పెత్తందారా? పేదవాడా? అని టీడీపీ అధినేత ప్రశ్నించారు. విదేశీ విద్య పథకాన్ని రద్దు చేసిన పెత్తందారు జగన్మోహన్ రెడ్డి అని మండిపడ్డారు. 'టిడ్కో ఇళ్లను రద్దు చేసిన పెత్తందారుడు జగన్. దళితుడిని చంపి ఇంటికి పంపిన వారితో కులికే పెత్తందారుడు జగన్. విద్యుత్ చార్జీలను 9 సార్లు పెంచిన పెత్తందారుడు జగన్. ప్రజల్ని మెప్పించండి తప్ప మిడిసి పడొద్దని వైసీపీని చంద్రబాబు తీవ్రంగా హెచ్చరించారు. నేరస్తులు, కరుడుగట్టిన వాళ్లు ఆ బ్యాచ్ వాళ్లతో అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల రోజు వరకు పోరాడాలని టీడీపీ శ్రేణులు, ఓటర్లకు చంద్రబాబు పిలుపునిచ్చారు.

**ఇంటికి పంపేందుకు మేమూ సిద్ధమే :** వైసీపీ పాలనలో రాయలసీమను రాళ్లసీమగా మార్చారని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు విమర్శించారు. ఎన్నికల్లో ఓటు అడిగే అర్హత ఆ పార్టీ నేతలకు లేదన్నారు. చిత్తూరు జిల్లా పలమనేరులో నిర్వహించిన 'ప్రజాగళం' ప్రచారయాత్రలో ఆయన మాట్లాడారు. సీమలో జగన్ ఒక్క ప్రాజెక్టునూ పూర్తిచేయలేదన్నారు. టీడీపీ హయాంలో పలు ప్రాజెక్టులు 90 శాతం పూర్తయితే మిగిలిన 10 శాతం కూడా కంప్లీట్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమకు కృష్ణా జలాలు అందించిన వ్యక్తి ఎన్టీఆర్ అని చెప్పారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు-నగరి ప్రారంభించామని వివరించారు. జగన్‌ను ఇంటికి పంపేందుకు తామూ సిద్ధమని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

**సాక్షికి రూ.వేల కోట్ల ప్రకటనలు :** టీడీపీ హయాంలో సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చామని, దీంతో కరవు సీమలో నీటిపారుదల రంగంలో మార్పులు వచ్చాయని చంద్రబాబు అన్నారు. రాష్ట్ర విభజనతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇరిగేషన్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాం. ఐదేళ్లలో రూ.68వేల కోట్లు ఖర్చు చేశాం. రాయలసీమ లోనే రూ. 12వేల కోట్లు ఖర్చు పెట్టాం. హంద్రీనీవాపై రూ.4,200 కోట్లు ఖర్చు చేయడంతో పనులు పరుగులు పెట్టాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 25 ప్రాజెక్టులను రద్దు చేసిన నీచ చరిత్ర వైసీపీ ప్రభుత్వానిది. రాయలసీమలో నీటిపారుదల ప్రాజెక్టులకు కేవలం రూ.2,165 కోట్లే కేటాయించారు.

# వనితమ్మకు ప్రజల ఆశీర్వాదం

● గోపాలపురం నియోజకవర్గంలో

● ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న తానేటి వనిత







**గోపాలపురం,కలంకౌంటర్ :** గోపాలపురం మండలం గంగోలు పంచాయతీ పరిధిలో హుకుంపేటలో గడప గడపకు మన ఆడపడుచు కార్యక్రమంలో ప్రజల నుంచి ఆశీర్వాదం తీసుకుంటున్న గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర హెూంమంత్రి డాక్టర్ తానేటి వనిత . విజయోస్తు వనితమ్మ అంటూ దీవెనలు అందిస్తున్న నాయకులు ప్రజలు.

# గన్నవరంలో "నిజం గెలవాలి" యాత్ర

● నారా భువనేశ్వరి గారికి సతీసమేతంగా ఘన స్వాగతం పలికిన యార్లగడ్డ వెంకట్రావు



**హనుమాన్ జంక్షన్,కలంకౌంటర్ :** 'నిజం గెలవాలి' యాత్రలో భాగంగా కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరిబుధవారం సాయంత్రం పర్యటించారు. ముందుగా హనుమాన్ జంక్షన్ కు విచ్చేసిన భువనేశ్వరి కి యార్లగడ్డ దంపతులు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. హనుమాన్ జంక్షన్ అభయాంజనేయ స్వామి ఆలయంలో భువనమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గం నలువైపుల నుండి పెద్దఎత్తున తెలుగుదేశం, జనసేన, బి.జె.పి పార్టీలకు చెందిన తెలుగు మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని నారా భువనేశ్వరి తమ మద్దత్తు తెలియజేశారు. అనంతరం బాపులపాడు మండలం బిళ్ళనపల్లి గ్రామానికి చేరుకున్న భువనేశ్వరి గ్రామస్తులు యెదురువాడ కిరణ్, యెదురువాడ బసవరావు కుటుంబ సభ్యులను కలసి వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకొని వారిని పరామర్శించారు. గతంలో చంద్రబాబు అరెస్ట్ సమ యంలో టీడీపీ వీర అభిమానులైన వీరు ఇరువురు తీవ్ర మనస్తాపానికి గురై మృతి చెందారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి ఇరువురి కుటుంబాలను కలసి వారిని ఓదార్చి అండగా ఉంటామన్న భరోసాను కల్పించారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్ట్ చేసి 53 రోజులు జైలుపాలు చేశారని, ఆ సమయంలో 203 మంది తెలుగుదేశం కార్యకర్తలు చనిపోయారని, తెలుగుదేశం పార్టీ నిలబడాలని నారా చంద్రబాబునాయుడు గారి అభిమానులు, రాష్ట్ర ప్రజలు ఆలోచిస్తున్నారని, ఆ సమయంలోనే ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు బిళ్ళనపల్లి గ్రామానికి చేరుకోవటం జరిగిందని తెలిపారు. ఒకప్పుడు రాజకీయమంటే హుందాగా గర్వంగా ఉండేదని, ఇప్పుడు ఆపరిస్థితి లేదని ఆవేదన వ్యక్తంచేశారు. చంద్రబాబు నాయుడుకు, నారా లోకేష్ కు ప్రతి ఒక్క కార్యకర్త చేయిచేయి కలిపి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం - జనసేన - బి.జె.పి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు జీవితాన్ని కార్యకర్తలకు అంకితం చేశారని, లీడర్ ఏవిధంగా వుంటే కార్యకర్తలు ఆవిధంగా ఉంటారని అన్నారు. త్వరలోనే మన ప్రభుత్వం రాబోతుందని పతనమైన వ్యవస్థలను సరిచేసి అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్కరిమీద జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేసి దోషులను కఠినంగా శిక్షిస్తామని, కార్యకర్తలు, అభిమానులు ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. కార్యక్రమానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ, జనసేన, బి.జె.పి కూటమికి చెందిన మహిళలకు, నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచుమర్తి అనురాధ, కొనకళ్ళ నారాయణ, చలమలశెట్టి రమేష్ బాబు, మల్లికార్జున రాజు, చిరుమామిళ్ల సూర్యం, బచ్చుల సుబ్రహ్మణ్యం (బోసు), దయాల రాజేశ్వరరావు, సర్నాల బాలాజీ, తగరం కిరణ్, పుట్టా సురేష్, జాస్తి వెంకటేశ్వరరావు, ఆరుమళ్ళ కృష్ణారెడ్డి, గొడ్డళ్ల చిన్న రామారావు, దొంతు చిన్న, ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, మూల్పూరి సాయి కళ్యాణి, గుండపనేని ఉమా వరప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు, గూడవల్లి నరసింహారావు, వేగిరెడ్డి పాపారావు, ఆలూరి రాంబాబు, వెలివెల వెంకటేశ్వరరావు, జూపల్లి సురేష్, గుజ్జర్లమూడి బాబురావు, అట్లూరి శ్రీనివాసరావు, బొప్పన హరికృష్ణ, మేడేపల్లి రమ, పొదిలి లలిత, మొవ్వ వెంకటేశ్వరరావు, వడ్డిల్లి లక్ష్మి, గరికపటి నాగలక్ష్మీ, మండవ రమ్యకృష్ణ, చిక్కవరపు నాగమణి, బుస్సే సరిత, వడ్డీ నాగేశ్వరరావు, బొమ్మసాని అరుణ, చలసాని శ్రీనివాసరావు, కొల్లా ఆనంద్, సాంబు, మొవ్వ వేణుగోపాల్, కుమారస్వామి, సాయిల నాగేశ్వరరావు, కలపాల సూర్యనారాయణ, కొసరాజు సాయి, పరచూరి నరేష్, సుజాత, చిన్నం శ్రీదేవి, వల్లభనేని నాగమణి, యనమదల సతీష్, లావేటి వెంకటేశ్వరరావు, కృష్ణ ప్రసాద్, కలపాల కుమార్, మజ్జిగ నాగరాజు, కొండపల్లి వెంకన్న, కొండేటి నాగరాజు, వేగే కృష్ణారావు, ఓగిరాల నాని, మేడికొండ సూర్యప్రకాష్, తదితరులు పాల్గొన్నారు..

# వాసవి క్లబ్స్ ద్వారా ఉచిత వైద్య సేవలు అందించటం అభినందనీయం - వాణి వెంకట్




**గుంటూరు,కలంకౌంటర్ :** జై వాసవి అరండల్ పేట ఏడవ లైన్ శ్రీ రంగనాథ స్వామి గుడి యందు%ఎ217గూ% రీజియన్ 4 జోన్ 2 భవిరిశెట్టి శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా మెడికల్ క్యాంపు నందుముఖ్యఅతిథిగా పాల్గొన్న వాణీ వెంకట్. గుంటూరు వాసవి వనిత జాగృతి, తెనాలి వనిత ఆంధ్ర పారిస్, పొన్నూరు స్వర్ణపురి కపుల్స్, వనిత క్లబ్ పీస్ టి లు సంయుక్తంగా పాల్గొన్నారు.ఆర్ సి రంగా రత్నశ్రీ, మాజీ వాసవి క్లబ్ గవర్నర్ నాగేంద్ర పాల్గొన్నారు ఈ సందర్భంగా వాణి వెంకట్ త్రిపుర మల్లు మాట్లాడుతూ . రమేష్ హాస్పిటల్ వారి సహకారంతో ఈ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ క్యాంపు నందు దాదాపు వంద మంది కి పైగా బీపీ , జి ఆర్ బి ఎస్ , పిఎఫ్టి పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు ఇవ్వడం జరిగిందని వాణి వెంకట్ తెలిపారు. జోన్ చైర్మన్ శ్రీదేవి తన పరిధిలోని క్లబ్బులన్నింటి ద్వారా సమాజసేవే కాకుండా స్త్రీ లకి అవసరమైన అన్నిరకముల వైద్య పరీక్షలు చేయించుట గొప్ప విషయమని ఆమె అన్నారు. రమేష్ హాస్పిటల్స్ వారికి కృతజ్ఞతలు తెలిపారు శ్రీదేవికి మిగతా క్లబ్ మెంబర్స్ కి ధన్యవాదాలు తెలిపారు

# పేర్ని కిట్టు ప్రచారానికి విశేష ఆదరణ







**మచిలీపట్నం,కలంకౌంటర్ :** గిలకలదిండిలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) ఆధ్వర్యంలో కొనసాగుతున్న గడప గడపకు కార్యక్రమం.. ప్రతి గడపలో ఘనంగా స్వాగతం పలుకుతున్న ప్రజలు.



# మచిలీపట్నం 3వ డివిజన్ బాప్టిస్ట్ చర్చ్ లో ప్రార్థనలో పాల్గొన్న తెదేపా జనసేన బిజెపీ వుమ్మడి అభ్యర్థి కొల్లు రవీంద్ర

-మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :



Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com